హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి

- 23 వరకు రాష్ట్రపతి నిలయంలో శీతాకాల విడిది

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ విచ్చేశారు. సోమవారం ఢిల్లీ నుంచి ఆమె ప్రత్యేక విమానం ద్వారా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆమె ఐదు రోజుల పాటు బస చేయనున్నారు. ఈ నెల 23న తిరిగి ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము వచ్చిన నేపథ్యంలో బొల్లారంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనగామ కలెక్టరేట్‌లో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులతో ఆయా శాఖలపై ఆయన సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సాగు, తాగునీరు, రోడ్ల మరమ్మత్తులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, జిల్లా ప్రజా పరిషత్, పురపాలక సంఘం, ధాన్యం కొనుగోళ్లు, పరిశ్రమలు, ఎస్‌సి, బిసి సంక్షేమ శాఖలు, పౌర సరఫరాలు తదితర శాఖలపై అధికారులతో సమీక్షించారు. వెంటనే సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి జాప్యం చేయొద్దని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేగా మొదటిసారి సమీక్షా సమావేశానికి వచ్చిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి.. కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేస్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో ఎంపిపి కళింగరాజు, పిఎసిఎస్ జనగామ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఇఒ అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, సిపిఒ ఇస్మాయిల్, డిఎస్‌ఒ రోజారాణి, టీడబ్ల్యూఒ జయంతి, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యతల స్వీకరణ

- ఆర్‌టిసి, రవాణాశాఖకు చెందిన మూడు ఫైళ్లపై సంతకం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఆ తర్వాత ఆయన టిఎస్‌ఆర్‌టిసి, రవాణా శాఖకు సంబంధించిన మూడు ఫైళ్లపై సంతకం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు కింద రీయింబర్స్‌మెంట్ కోసం రూ.212.50 కోట్లను విడుదల చేస్తూ ఒక ఫైలు, 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి రూ.162.50 కోట్లను విడుదల చేస్తూ మరో ఫైలు, హెడ్ ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ ఎల్ పాండుబాబు భార్య రాజ్యలక్ష్మికి రూ.లక్ష మెడికల్ క్లెయిమ్‌ను మంజూరు చేస్తూ మూడో ఫైల్‌పై ఆయన సంతకం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వివేక్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణీప్రసాద్, టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు కలిసి అభినందించారు.

భూమిని గుర్తించండి

నూతన పారిశ్రామిక వాడలకు

- ఒఆర్‌ఆర్, త్రిపుల్‌ఆర్‌కు మధ్య 500 నుంచి వెయ్యి ఎకరాలుండాలి
- గతంలో పరిశ్రమలకు కేటాయించిన భూముల వివరాలివ్వండి
- అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నూతన పారిశ్రామికవాడలను ఏర్పాటు చేసేందుకు ఔటర్ రింగ్ రోడ్ (ఒఆర్‌ఆర్)కు బయట, రీజినల్ రింగ్ రోడ్ (త్రిపుల్‌ఆర్)కు లోపల 500 నుంచి వెయ్యి ఎకరాల మేరకు భూములను గుర్తించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆయా భూములు విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు 50 నుంచి 100 కిలో మీటర్ల దూరంలోపే ఉండాలని కోరారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిపై సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సిఎం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పరిశ్రమల కోసం సేకరించేవి బంజరు భూములుగా ఉండడంతోపాటు సాగుకు యోగ్యం కానివిగా ఉండాలని స్పష్టం చేశారు. దీనివల్ల, రైతులకు నష్టం కలగదని, కాలుష్యం తక్కువగా ఉంటుందని, అభివృద్ధి వికేంద్రీకరణకు అవకాశముంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు

రాష్ట్రంలో పరిశ్రమలకు కేటాయించిన భూములు, పారిశ్రామిక అవసరాలకు కాకుండా, ఆ భూములను ఉపయోగించకుండా ఉన్న వాటిపై పూర్తి వివరాలను అందజేయాలని ఆదేశించారు. పారిశ్రామిక వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అనేక కంపెనీలకు గతంలో పెద్ద ఎత్తున భూములను కేటాయించారని అన్నారు. వాటిలో ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారు, వాటి ప్రస్తుత పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యతనివ్వాలి

రాష్ట్రంలో కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వాలని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని నాచారం, జీడిమెట్ల, కాటేదాన్ తదితర పారిశ్రామికవాడల విషయంలో ప్రత్యామ్నాయాలను సూచించాలని కోరారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తుల కంపెనీల ఏర్పాటుకు చేపట్టాల్సిన చర్యలపై మధ్య ప్రాచ్య, యూరోపియన్ దేశాల్లో అమల్లో ఉన్న విధానాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. రాష్ట్రంలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ, నిరుపయోగ, బంజరు భూములను గుర్తించి పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇవి నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు. దీనివల్ల ఆయా భూములకు ధరలు కూడా తక్కువగా ఉండడంతోపాటు భూసేకరణకు రైతులు కూడా సహకరిస్తారని వివరించారు. పరిశ్రమలకు థర్మల్ విద్యుత్ వినియోగం కాకుండా సోలార్ పవర్‌ను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో మోడల్ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యతనిస్తూ తగు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా బాలానగర్‌లోని ఐడిపిఎల్ భూముల పరిస్థితిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, సీఎంవో అధికారులు వి శేషాద్రి, శివధర్‌రెడ్డి, షానవాజ్ కాసీం తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేదు..అంతా నాసిరకమే..

- తప్పు చేసి ఎవరూ తప్పించుకోజాలరు
- ఎల్‌అండ్‌టి ప్రతినిధులపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

'అంత పెద్ద ప్రాజెక్టులో నాసిరకంగా, నాణ్యత లేకుండా పనులు ఎలా చేశారు' అంటూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎల్‌అండ్‌టి కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పనులకు సంబంధించిన అంశాలపై చర్చిందేకు సోమవారం సచివాలయంలో ఆ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఏదో ఒక లెటర్ అధికారికిచ్చి మా ప్రమేయం లేదని తప్పించుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజా ధనాన్ని వృథా చేసి, ప్రాజెక్టు కూలిపోవటానికి కారణమైన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని ఆయన తెలిపారు. మేడిగడ్డ ఘటనపై పూర్తి స్థాయి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను కట్టిన ఏజెన్సీలను కూడా పిలిచి మాట్లాడాలనీ, తప్పు చేసిన వారు తప్పించుకోవాలని చూస్తే చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇదీ జరిగింది..!

మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన ప్రాంతాన్ని, దెబ్బతిన్న పియర్స్‌ను పునరుద్ధరించే పని తమది కాదని నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ ఇటీవల స్పష్టం చేసింది. దానికి అయ్యే మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందనీ, అందుకోసం అనుబంధ ఒప్పందం చేసుకుంటేనే ముందుకెళ్తామని పేర్కొంది. బ్యారేజీ కుంగినప్పుడు నిర్వహణ గడువు ఇంకా ఉందనీ, పునరుద్ధరణకు అయ్యే ఖర్చు మొత్తం నిర్మాణ సంస్థే భరిస్తుందని ప్రాజెక్టు ఇంజినీర్లు అధికారికంగా ప్రకటించారు. నిర్మాణ సంస్థ కూడా ఈ మేరకు ప్రకటన చేసింది. తాజాగా ఇందుకు భిన్నంగా లేఖ రాయడం, దీనిపై తదుపరి చర్య తీసుకోవాలని సంబంధిత ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ) కింది స్థాయి ఇంజినీర్లకు ఆ లేఖను పంపడం చర్చనీయాం శంగా మారింది. బ్యారేజీ కుంగిన చోట పియర్స్, పునాదికి ఏం జరిగిందో తెలుసుకోవ టానికి ఆ ప్రాంతంలోకి నీరు రాకుండా మళ్లించేందుకు కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఆ నిర్మాణానికి రూ.55.75 కోట్లు ఖర్చవుతుందనీ, ఈ మొత్తానికి ఒప్పందం చేసుకోవాలని కోరుతూ ఎల్‌అండ్‌టీ ఈ నెల 2న కాళేశ్వరం ఎత్తిపోతల ఈఎన్‌సీ(రామగుండం) వెంకటేశ్వర్లుకు లేఖ రాసింది. ఈ లేఖను ఈ నెల 5న సంబంధిత ఎస్‌ఈకి పంపి, అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈఎన్‌సీ సూచించారు. దెబ్బతిన్న బ్లాక్‌ను, పియర్స్‌ను పునరుద్ధరించ టానికి సుమారు రూ.500కోట్ల వరకు ఖర్చు కావొచ్చని నీటిపారుదల శాఖ ప్రాథమికంగా పేర్కొంటూ వచ్చింది.

మరోవైపు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో కుంగుబాటుకు గురైన మేడిగడ్డ(లక్ష్మి) బ్యారేజీకి సంబంధించిన పూర్తి వివరాలివ్వాలని నీటిపారుదల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సిఎం, ఆదివారం తన నివాసంలో ఇంజినీర్లతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం హయాంలో కొత్తగా నిర్మించిన ప్రాజెక్టులు, వాటికి చేసిన ఖర్చుల వివరాలను అందజేయాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై వాస్తవాలను తేల్చేందుకు జ్యుడిషియల్ విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.

యువత అవకాశాలను వినియోగించుకోవాలి

- జాబ్ మేళాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) నిర్వహి స్తున్న జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం క్వాడ్రంట్ ఆఫీస్, ఐటి సెజ్ మడికొండలో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా లో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో ఉద్యోగాల భర్తీకి తెలంగా ణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) జాబ్ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్న 35 కంపెనీలు సుమారు 1500 నుంచి 2000 వరకూ ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్‌లో ఉన్న క్వాడ్రంట్ టెక్నాలజీస్ సంస్థలో జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, జెన్ పాక్ట్, క్వాడ్రంట్ టెక్నాలజీస్, థ్రిమిర్ సాఫ్ట్‌వేర్, కారా, వన్‌స్టాప్, టాటా స్ట్రైవ్, అపోలో మెడ్ స్కిల్స్, వరుణ్ మోటార్స్, వీ3 టెక్ సొల్యూషన్స్ వంటి కంపెనీలు ఈ మేళాలో పాల్గొన్నాయి. యువతలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు, యువతకు ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల్లో స్థానికంగా పెద్ద సంఖ్యలో ఉపాధి ఆకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు ఏ.నాగరాజు, గుంటి కుమారస్వామి, ఎంపి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

పాఠశాల విద్యాశాఖ సంచాలకులుగా పనిచేస్తున్న శ్రీదేవసేనకు కమిషనర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీదేవసేనకు కమిషనర్‌గా పదోన్నతి రావడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నేతలు, పలువురు అభినందనలు తెలిపారు.

ఎల్‌బి స్టేడియంలో 22న క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో ఈ నెల 22న ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.కాంతి వెస్లీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఏడాది ఆనవాయితీగా ఈ వేడుకలను నిర్వహిస్తున్న సంగతి విదితమే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

రేపు డీసెట్ ధ్రువపత్రాల పరిశీలన

- 30న సీట్ల కేటాయింపు
- మొదటి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డిఇఐఇడి), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డిపిఎస్ఇ) కోర్సుల్లో 2023-25 బ్యాచ్ ప్రవేశాల కోసం నిర్వహించిన డిసెట్-2023 కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు డిసెట్ కన్వీనర్ ఎస్ శ్రీనివాసాచారి మొదటి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేశారు. గతంలో హాజరుకాని వారికి బుధవారం ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 22 నుంచి 27 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని వివరించారు. 30న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. వచ్చేనెల ఒకటి నుంచి మూడు వరకు ఫీజు చెల్లించి అడ్మిషన్ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అదేనెల ఐదున కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. ఎనిమిదిన కాలేజీల్లో విద్యార్థులకు అవగాహన తరగతులుంటాయని తెలిపారు. డీసెట్‌కు మొత్తం 6,485 మంది దరఖాస్తు చేస్తే, 5,150 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైన విషయం తెలిసిందే. వారిలో 3,975 (77.18 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు.

విద్యుత్‌రంగ కార్పొరేటీకరణ వద్దు

- ఆ నిబంధనలు తొలగించండి
- వినియోగదారుల హక్కులు పరిరక్షించండి
- మీ నిర్లక్ష్య ఆర్థిక భారాన్ని మేం ఎందుకు భరించాలి?
- ఇఆర్‌సి బహిరంగ విచారణలో విద్యుత్‌రంగ నిపుణులు

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్‌రంగ కార్పొరేటీకరణ విధానాలను 2024-2029 మల్టీ ఇయర్ టారిఫ్ (ఎమ్‌వైటీ) ప్రతిపాదిత నిబంధనల నుంచి తొలగించాలని పలువురు విద్యుత్‌రంగ నిపుణులు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు తీసుకొనే అనాలోచిత నిర్ణయాలు, విద్యుత్ సంస్థలు చేసే నిర్లక్ష్య పూరిత తప్పిదాలకు వినియోగదారులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్నించారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్‌ఈఆర్సీ) ఆధ్వర్యంలో సోమవారంనాడిక్కడి కోర్టు హాల్‌లో చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు అధ్యక్షతన సభ్యులు ఎమ్‌డీ మనోహరరాజు (టెక్నికల్), బండారు కృష్ణయ్య (ఫైనాన్స్) నేతృత్వంలో ఎమ్‌వైటీపై బహిరంగ విచారణ జరిగింది. విద్యుత్‌రంగ నిపుణులు, సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ కన్వీనర్ ఎమ్ వేణుగోపాలరావు మాట్లాడుతూ.. కార్పొరేటీకరణకు అనుగుణంగా ఉన్న నిబంధనల్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఎమ్‌వైటీ నిబంధనలు విద్యుత్ వినియోగదారుల హక్కుల్ని కాపాడేలా ఉండాలే తప్ప, వారిపై ఆర్థికభారాన్ని పెంచేలా ఉండటం సరికాదన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) బహిరంగ విచారణల్లో ఈఆర్సీ ఎదుట చెప్తున్న మాటలు, అంకెలకూ, ఆ తర్వాత సమర్పిస్తున్న లెక్కలకు మధ్య భారీ అంతరం ఉంటున్నదనీ, ప్రణాళికల అంచనాలు పూర్తిగా మారిపోతున్నాయని చెప్పారు. హేతుబద్ధత లేని ఇలాంటి నిర్ణయాల వల్ల విద్యుత్ వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని స్పష్టంచేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకొని, ఆ తర్వాత వద్దన్నారనీ, ఫలితంగా రూ.300 కోట్ల పరిహారం చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఇలాంటి తప్పుడు నిర్ణయాలకు విద్యుత్ వినియోగదారులు బాధ్యులు ఎలా అవుతారని ప్రశ్నించారు. అసలు ఇలాంటి నిర్ణయాలకు బాధ్యులు ఎవరో కూడా ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదన్నారు. విద్యుదుత్పత్తిదారులకు సకాలంలో పేమెంట్స్ చేయకుంటే, వడ్డీ, జరిమానాలతో సహా చెల్లించాలని షరతులు పెట్టారనీ, అలా చెల్లింపులు చేయాల్సింది విద్యుత్ సంస్థలే తప్ప ప్రజలు కాదని తేల్చిచెప్పారు. ఆ వడ్డీలు, జరిమానాలు అంతిమంగా ప్రజలపైనే పడుతున్నాయని గుర్తుచేశారు. తెలంగాణ డిస్కంలు మూడేండ్ల వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనలు (ఏఆర్‌ఆర్) ఇవ్వలేదనీ, సుమోటోగా స్వీకరించాల్సిన ఈఆర్సీ కూడా తన విధినిర్వహణలో ఫెయిల్ అయ్యిందని చెప్పారు. రాజకీయపార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చే వాగ్దానాల అమల్లో ఈఆర్సీ భాగస్వామ్యం కావడం సరికాదన్నారు. ఆయా వాగ్దానాల అమలుపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు లభించేదాకా, వాటికి ఆమోదం తెలపడం సరికాదన్నారు. ఇలాంటి తప్పుడు నిర్ణయాల వల్లే డిస్కంలు ఆర్థికంగా కుప్పకూలుతున్నాయని తెలిపారు. విద్యుదుత్పత్తి సంస్థల మధ్య పోటీ ఉంటేనే, ధరలు నియంత్రణలోకి వస్తాయనీ, దానికి సోలార్ విద్యుత్ ధరల తగ్గుదలే ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు. ఉత్పత్తి సంస్థల వద్ద ధర ఎక్కువుందని కొనుగోళ్లు ఆపేస్తే, ఫిక్సెడ్ చార్జీలు చెల్లించాల్సి వస్తున్నదనీ, తక్కువ ధర కరెంటు కంటే ఈ చార్జీలే అధికంగా ఉంటున్నాయని వివరించారు. సహజవాయువు (గ్యాస్)

ఆధారిత విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో కార్పొరేట్ సంస్థలు రూపాయల్లో పెట్టుబడులు పెడితే, డాలర్లలో చెల్లింపులు చేయడం ఏంటని ప్రశ్నించారు. బొగ్గు సరఫరాలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందనీ, ఫలితంగా విదేశీ బొగ్గు దిగుమతులు పెరిగాయని చెప్పారు. కానీ స్వదేశంలోని బొగ్గును ఆదానీ గ్రూపు సంస్థలు విదేశాలకు ఎగుమతి చేసి, అక్కడి నుంచి ఇక్కడకు దిగుమతి చేసుకుంటున్నట్టు చూపుతున్నాయనీ, ఇదేం న్యాయమని నిలదీశారు. వినియోగదారుల హక్కుల్ని కాపాడేలా, వారిపై ఆర్థికభారాలు లేకుండా ఎమ్‌వైటీ నిబంధనలు ఉండాలని కోరారు. ప్రయాస్ గ్రూప్ సభ్యులు ఎన్ శ్రీకుమార్ మాట్లాడుతూ.. ఎమ్‌వైటీ విశ్లేషణకు ఈఆర్సీ అతి తక్కువ సమయం కేటాయించిందనీ, దీనివల్ల అనేక విషయాలు మరుగునపడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిస్కంలు సరైన ప్రణాళికలు రూపొందించాలనీ, దానికి అనుగుణంగా విద్యుత్పత్తి, ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంచనాలు తలకిందులైతే వినియోగదారులపైనే ఆర్థిక భారాలు పడతాయని విశ్లేషించారు. ప్రయివేటు సంస్థల ప్రవేశం ఉన్నప్పుడు కాంపిటీటివ్ బిడ్డింగ్ ఉండాలనీ, దానివల్ల ధరలు తగ్గుతాయని అన్నారు. బహిరంగ విచారణలో డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కో, సింగరేణి కాలరీస్, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ప్రతినిధులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE FIIND ADDL DISTRICT JUDGE KURNOOL AT ADONI.
I.A.NO.205/2019 in O.S NO.21/2017.
Between:
Vijaya Bank, Mantralayam, represented by its Branch Manager, Mantralayam. ...Petitioner.
Vs.
Smt. Pasuvula Saritha and others. ...Respondents.
TO:
R-1 Smt. Pasuvula Saritha W/O. Panga Swamy Naidu, Hindu, major, cultivator, resident of Mallemdoddi village, Maldakal Mandal.
R-2. Desai Narasinga Rao S/O. Prahallada Rao, Hindu, major, cultivator, resident of leeja village Mahaboob Nagar District.
R-6. Kuruva Ramudu S/O. Kuruva Beeranna, Hindu, major, cultivator. resident of Mallemdoddi village, Maldakal Mandal.
Whereas the above named the Petitioner filed the above Petition Under Order 34 Rule 5 and section 151 C.P.C., for passing of Final Decree in terms of Preliminary Decree. You are hereby directed to appear before this Honorable court on 28-12-2023 either in persons or your Advocate and file your counter if any, failing which the matter will be decided in your absence and you will be set ex-parte.
SHRI. Y.R. MALLIKARJUNA,
ADVOCATE FOR PETITIONER
ADONI-518301.
KURNOOL DISTRICT. A.P.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-cum-VIII AMM; RANGAREDDY DISTRICT AT: KUKATPALLY
OS No.372 Of 2023
Between:
Bank of Baroda, Madhapur Branch ...Plaintiff
Vs.
Jangyeswar Pradhan & another ...Defendant
To
1.Jangyeswar Pradhan s/o Padmacharan Pradhan Age 26 years, occupation service do 501, Egan apartment, Paramount colony, Tolichowki, Hyderabad 500008
Defendant No.1
2.Pradeep Kumar Behera s/o Lambodar Behera s/o age 36 years occupation service r/o Sowmyareddy apartments, Shaikpet Natal Dmart, Hyderabad- 500081
Defendant No.2
Take notice that the above named Plaintiff bank has filed suit for recovery of Rs.2,22,648/- against you. The Suit stands posted to **26/12/2023 for your appearance and filing written statement. Yau are required to appear and file written statement on 26/12/2023 at 10.30 a.m** In default, the suit will be heard and determined in your absence.
By order of the Court
D.R. Kulkarni,
Advocate/counsel for the Plaintiff
1-8-1224, LIG, Baghlingampally,
Hyderabad-600044
Mobile No.9849814411.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD
O.P .No .1413 of 2023
Between:
C.Rama Lakshmamma ...Petitioners
AND
Glanteagle Infra Private Ltd.and Others ...Respondents
To,
1. Saidulu Nallala S/o Lingaiah, aged about: Major, Occ: Owner of the Crime vehicle, R/o.H.No.1-130/A, Sarvaram, Mothey, Nalgonda Dist
Please take notice that the above OP is filed for Claiming Compensation. against the Respondents 1to 3 and the case stands posted to 10-01-2024, at 10-30 am for your appearance. If any person or through your counsel on the said date, if not appear the OP will be heard and determined in your absence.
[By order of the Court]
G. BRAHMANAD REDDY
Advocates for Petitioners
9-1-43/53/17/C,
Prashanth Nagar, Langer House,
Hyderabad.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-cum-VIII AMM; RANGAREDDY DISTRICT AT: KUKATPALLY
OS No.373 of 2023
Between:
Bank of Baroda, Madhapur Branch ...Plaintiff
Vs.
Gudise Ramesh & another ...Defendant
To
1. Gudise Ramesh s/o G.Kankakaiah Age 33 years, occupation business r/o H.No.1-39-95, Arjun Nagar, Rasoolpura, Secunderabad-500003 ...Defendant No.1
2. Gudise Vijay Kumar s/o G. Ashok age Major occupation business r/o H.No.1.- 38-3567, Indiramma Nagar, Rasoolpura, Begurnpet, Hyderabad-500016 ...Defendant No.2
Take notice that the above named Plaintiff bank has filed suit for recovery of Rs.4,30,291/- against you. Suit Summons served on the defendant No.1 and is set ex parte on 8/8/2023 The Suit stands posted to **26/12/2023 for appearance and filing written statement of the defendant No.2 and you are required to appear and file written statement on 26/12/2023 at 10.30 a.m.** In default, the suit will be heard and determined in your absence,
By order of the Court
D.R. Kulkarni,
Advocate/counsel for the Plaintiff
1-8-1224, LIG, Baghlingampally,
Hyderabad-600044
Mobile No.9849814411.

IN THE COURT OF THE MACT CUM III ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD
O.P.No. 239 OF 2020
BETWEEN :
M.Santosh Bhargay. ...Petitioner.
AND
P.Venkateshwar Reddy & others. ...Respondents.
To,
Pasula Venkateshwar Reddy, S/o. P.Gopal Reddy, aged major, Occ: Owner of DCM No. TS 31T 1001 R/ o. 1-37, Thotapally village, Kalwakurthy, Nagarkurnool, Telangana. ...Respondent No.1.
P.Akram S/o. P.Chinnajangaiah, aged major, Occ: Driver of DCM R/o. P.No. 527, Dwarakanagar, Hasthinapuram, Saroornagar, R.R. District - 500 035 ...Respondent No.3.
Please take notice that the petitioner has filed the above O.P. against you No.1 and 2 and other respondent for claiming compensation for the injuries sustained by the petitioner in a road which was occurred on 05.06.2019 at about 8.20 hours at near Andhra Bank on HMT Road, Jeedimetla by respondent's vehicle i.e, DCM bearing No. TS 31 T 1001. The said O.P. is posted to **31.01.2024** at **10.30** AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by 10.30 AM in person or through your counsel, failing which the matter will be decided on your obsence. Hence this notice.
BY ORDER OF THE COURT
M. VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad
Ph: 7673904549 9330489999

పబ్లిక్ నోటీసు
In the Court of the Senior Civil Judge at Kaikalur
O.S. No. 32/2023
Between:
Gorthi Venkata Ramana ***...Plaintiff***
AND
1. Gorthi Prasad
2. Gorthi Durga Bhavani ***...Defendants***
To:
D-1: Gorthi Prasad, S/o. Viswanadham, R/o. H.No. 75, C-185, Aditya Gardens, Devendra Nagar, Sri Sainagar, Nijampeta, Bachupally, Hyderabad, T.S. State, Hyderabad City Court Limits.
D-2: Gorthi Durga Bhavani, W/o. Gorthi Prasad, R/o. H.No. 75, C-185, Aditya Gardens, Devendra Nagar, Sri Sainagar, Nijampeta, Bachupally, Hyderabad, T.S. State, Hyderabad City Court Limits.
పై నెంబరు దావాను వాది ప్రతివాదులపై Specific Performance of Contract of Sale నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1, 2వ ప్రతివాదులకు కోర్టు నుండి ఎన్నిసార్లు దావా సమన్లు మరియు ఐ.ఎ. నెం. 428/2023 రులో నోటీసులు పంపిననూ 1, 2వ ప్రతివాదులు పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఎ. నెం. 428/2023 రులో నోటీసులు అమలుకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు **దీ. 28-12-2023వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 28-12-2023
శ్రీ జి.ఉదయ్ శంకర్
శ్రీ పి.పవన్‌కాంత్
వాది తరుపు న్యాయవాదులు, కైకలూరు
సెల్: 9490339161

అంగుళం కూడా కదలం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

'ఇండ్ల జాగలు, వాటికి పట్టాలిచ్చే వరకూ గుడిసెలు వేసుకున్న స్థలం నుంచి ఇంచు కూడా కదలం. ఇంకెన్నాళ్లు మమ్మల్ని మోసం చేస్తారు.. పోయిన సర్కారు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇయ్యలే. గుడిసెలు వేసుకున్న జాగలకూ పట్టాలియ్యలే. కొత్తగా వచ్చిన సర్కారైనా పట్టాలిచ్చి, మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలే..'' అని పేదలు నినదించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంటిస్థలాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుయాత్రకు సోమవారం వేలాదిగా ప్రజలు తరలొచ్చారు. ఎర్రజెండా చేతబూనిన పేదలు కలెక్టరేట్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ రెండు కిలోమీటర్ల పొడవునా భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఒకు దరఖాస్తులతోపాటు వినతిపత్రం అందించారు.

జగిత్యాల జిల్లా కేంద్ర శివారులోని నర్సింగాపూర్‌లో 437/112/2 సర్వే నెంబర్‌లోని దాదాపు 250 ఎకరాల ప్రభుత్వ భూమిలో సిపిఎం ఆధ్వర్యంలో వేలాది మంది పేదలు గుడిసెలు వేసుకున్నారు. ఇప్పటికే కోరుట్ల పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సాగుతున్న భూపోరాట స్ఫూర్తిగా జగిత్యాలలోనూ పేదలు తరలివచ్చారు. ప్రతి పేద కుటుంబం నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఆ మొత్తం దరఖాస్తులతో సోమవారం పెద్దఎత్తున ర్యాలీ, బహిరంగసభకు పిలుపునిచ్చారు. నిరుపేదలు వేలాదిగా జగిత్యాల జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. కలెక్టరేట్ ఎదుట బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ నాయకులు లెల్లెల బాలకృష్ణ, ఆశయ్య ప్రసంగించారు. నిరుపేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని చాకలి ఐలమ్మ నగర్‌గా నామకరణం చేసుకున్నామని, అక్కడ గుడిసెలు వేసుకున్న ప్రతి పేద కుటుంబానికీ 120 గజాల స్థలం, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 67 కేంద్రాల్లో లక్షలాది మంది గుడిసెలు వేసుకున్నారని గుర్తు చేశారు. జగిత్యాలలో గుడిసెలు వేసుకున్న భూమికి పట్టాలు ఉన్నాయని అధికారులు అబద్ధాలు ఆడుతున్నారని, ఎట్టి

ర్యాలీలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

పరిస్థితుల్లోనూ ఆ భూముల్లో గుడిసెలు తొలగించొద్దని అన్నారు. రెండు నెలలుగా నిరుపేదలు ఇంటి జాగా కోసం ఎండ, వాన, చలిని తట్టుకుని గుడిసెల్లో తల దాచుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోనెంబర్ 58 ప్రకారం ప్రతి కుటుంబానికీ 120గజాల స్థలం, దానికి పట్టాలు సాధించే వరకూ కొట్లాడుతామని తెలిపారు.

గత సర్కారు ఇండ్లు ఇవ్వకుండా, కనీసం జాగలూ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తాము చేస్తున్న ఇండ్ల స్థలాల పోరాట యాత్రకు వెంటనే మద్దతు ప్రకటించాలని నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లులేని ప్రతి పేదవారికీ ఇంటి స్థలం సహా ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించడం అభినందనీయమని, అది వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే పేదల ఇండ్ల స్థలాలపై ప్రకటన చేయాలన్నారు. కేంద్రంలోని మోడీ కూడా ప్రజలకు ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేండ్లుగా మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర సర్కారు రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు కలుపుకుని ప్రతి పేద కుటుంబానికీ ఇంటి నిర్మాణం కోసం రూ.15లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరి పోరాటానికి జగిత్యాల జిల్లాలోని విద్యావంతులు, ఉద్యమకారులు, వివిధ తరగతుల ప్రజలు, రాజకీయపార్టీల నాయకులు మద్దతుగా నిలవాలని కోరారు. టీఆర్‌నగర్ వద్ద వేసుకున్న గుడిసెవాసులకు అండగా నిలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సారంగపాణి, పార్టీ జిల్లా కన్వీనర్ గుగులోతు తిరుపతినాయక్, జగిత్యాల ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు రమేష్, ఇందూరి సులోచన, కో కన్వీనర్ వెల్గొండ పద్మ, సిరికొండ చంద్రయ్య, ఎమ్‌డి సలీం, బొడ్డు సుధారాణి, ఎం.డి. రఫీక్, వెల్మలపల్లి, వెంకటాచారి, ఎస్కె ఆఫీజా, బొర్రా శేఖర్, అంగోత్ నరేష్, రంగు హరీష్, బచ్చుల వినోద్ పాల్గొన్నారు.

- వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలివ్వాల్సిందే!
- ఇచ్చిన మాటను వెంటనే అమలు చేయాలి
- జగిత్యాలకు తరలొచ్చిన వేలాది మంది పేదలు
- కలెక్టరేట్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు భారీ ర్యాలీ
- ఇల్లులేని ప్రతి ఒక్కరికీ 120 గజాల స్థలం, రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్
- సిపిఎం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరుయాత్ర సక్సెస్

కబ్జాకోరుల చేతుల్లోనే సర్కారు భూములు

జగిత్యాల జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను రాజకీయ పలుకుబడి ఉన్నపెద్ద పెద్ద వ్యక్తులు, కార్పొరేట్ పెద్దలు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు.. అక్రమంగా ఆక్రమించుకున్నారని, వారంతా సత్రాలు, ట్రస్టులు, ఫాంహౌజ్‌ల పేర్లతో తోటలు, కంపెనీలు, ఫంక్షన్ హాల్స్, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, టింబర్ డిపోలు, ఇటుకల బట్టీలు పెట్టుకున్నారని సిపిఎం నాయకులు విమర్శించారు. అడ్డదారిలో ట్రస్టుల పేరుతో ప్రభుత్వ భూములను కబ్జా చేసి రెగ్యులరైజ్ చేసుకున్నారని ఆరోపించారు. జగిత్యాల పట్టణంలో కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ వెనుక కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ భూములు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయని చెప్పారు. ఎస్‌ఆర్‌ఎస్పీ క్వార్టర్స్ భూములు, వీక్లీ బజార్, మోతెచెరువు శికం భూమినీ మింగేశారన్నారు. తిమ్మాపూర్, ధరూర్, నర్సింగాపూర్ శివారు ప్రాంతంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమించు కున్నారని చెప్పారు. కొత్త బస్టాండ్ పెట్రోల్ బంక్, మంచాల రామేషం కాంప్లెక్స్, రాంబజార్ సర్దార్ సత్రానికి సంబంధించిన కోట్లాది రూపాయల విలువ చేసే భూములను అడ్డదారితో కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

భట్టికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు సిఐటియు వినతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలనీ, వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను సిఐటియు నాయకులు కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, తదితర నాయకులు డిప్యూటీ సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి మొదటి సమీక్షలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రస్తావించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల, కోలిండియా వేతనాల అమలు, జీఓ నెం.22పై సింగరేణి యాజమాన్యం గత రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖ, కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లింపు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రమైన వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వేతనాల పెరుగుదల, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిప్యూటీ సీఎం హామీనిచ్చారని మధు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

- అభివృద్ధికి ఇద్దరు మంత్రులు కృషి చేయాలి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, దీనికి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రధానంగా ప్రాజెక్టులు అసంపూర్తిగా నిలిచిపోయాయని, ఎస్‌ఎల్బీసీ టెన్నల్ పనులు, ఎడమ కాలువ పరిధిలోని లిఫ్టుల నిర్వహణ, మరమ్మతులు, వరద కాలువ రిపేర్లు వెంటనే పూర్తి చేయాలని కోరారు. దీని కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్నారు. పట్టణాల్లో నిలిచిపోయిన అంతర్గత డ్రెయినేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వెంటనే చేపట్టాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, రోడ్లు, ఉద్యోగ అవకాశాలు, కరెంట్ సమస్యలను పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం లబ్దిదారుల నుంచి డీడీల రూపంలో నగదు స్వీకరించిందని, ఆ లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అందుకు అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు నూకల జగదీష్ చంద్ర, మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, శశిధర్ రెడ్డి, వరలక్ష్మి, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని మన్నెగూడలో స్పీకర్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు.. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. తన ప్రాంత ప్రజలు తనను ఆహ్వానించి గొప్పగా సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సిఎం సోదరుడు తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ పట్లోళ్ల సతీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేందర్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

- హెచ్‌ఆర్‌సి వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎలాంటి బాధితులనైనా ఆదుకుంటున్నామని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (హెచ్‌ఆర్‌సి) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్‌ఎస్‌జె.థామస్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో కుటీర పరిశ్రమలతో స్వచ్ఛంద సంస్థల అనుసంధానం, పరస్పర అవగాహన కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ కుటీర పరిశ్రమలు మార్కెటింగ్ సమస్యను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు అవసరమైన మానవ వనరులను సమకూరుస్తూ పలువురికి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు తస్లీం బేగం, హెచ్‌ఆర్‌సి మహిళా ఫ్రంట్ జాతీయ అధ్యక్షురాలు జి.షీబా తదితరులు పాల్గొన్నారు.

చేనేత పథకాలను పునరుద్ధరిస్తాం

- మంత్రి తుమ్మల

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

చేనేత పథకాలను పునరుద్ధరిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో చేనేత సమస్యలపై పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేతల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు లేకుండా నిధులు కేటాయిస్తామని తెలిపారు. నూతన పథకాలు కూడా రూపొందిస్తామని హామీ ఇచ్చారు. తనను కలిసిన పద్మశాలి సంఘం నాయకులకు వివిధ జిల్లాల నుండి చేనేత సహకార సంఘం నాయకులతో పాటు చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆలుగు వర్షిని , డైరెక్టర్ శ్రీనివాసరావులతో సమీక్ష సమావేశం నిర్వహించి అప్పటికప్పుడే సంఘాలు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించి ఆ సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి కమ్మర్త మురళి, అఖిల భారత పద్మశాలి యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్ మాట్లాడారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వ పథకాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి ఇంజనీరింగ్ విభాగం జాతీయ అధ్యక్షులు పుట్ట పాండురంగయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పెద్ద జగదీష్ , రాపోలు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మీ-సేవ ఉద్యోగుల వేతనాలు పెంచండి

- ఐటి ముఖ్య కార్యదర్శికి మీసేవ ఎంప్లాయీస్ యూనియన్ వినతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మీ-సేవ ఉద్యోగులకు వేతనాలు పెంచాలనీ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని మీ-సేవ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఐటి ముఖ్య కార్యదర్శి, మీ-సేవ ఇఎస్‌డి డైరెక్టర్ జయేశ్‌రంజన్‌కు ఆ యూనియన్ ప్రతినిధులు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. పెరిగిన నిత్యావసర ధరలు, ఇంటి అద్దెల నేపథ్యంలో మీసేవ సెంటర్ మేనేజర్‌కు రూ.31,040, ఆపరేటర్‌కు రూ.22,900, అన్‌స్కిల్డ్ (హౌస్ కీపింగ్)కు రూ.19,500 అందించాలనీ, వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పిఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించేలా చూడాలని విన్నవించారు. మీసేవ ఉద్యోగులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో సెంటర్ల వద్ద సెక్యూరిటీ గార్డులను నియమించాలని కోరారు. మీసేవ ఉద్యోగులకు హెల్త్‌కార్డులిచ్చి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఆర్‌ఓ కొరియర్ రూ.3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సిబ్బంది కొరతను తీర్చాలనీ, ఇన్సెంటీవ్‌లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కళలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి : మల్లు రవి

ప్రజాశక్తి - కల్చరల్

మనుషులు మాత్రమే ఆస్వాదించే కళలు మానసిక ఒత్తిడిని తగ్గించి చైతన్యవంత జీవితానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లు రవి అన్నారు. రవీంద్ర భారతీ ప్రధాన వేదికపై శృతి లయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ నిర్వహణలో జరిగిన సినీ గీత విభావరికి ముఖ్య అతిథిగా మల్లు రవి పాల్గొని మాట్లాడారు. దేశ సంస్కృతికి కళలు ప్రతిబింబాలుని అన్నారు. దేవునికి, కళలకు సంబధం ఉందని కృష్ణ దేవరాయలు వంటి వారు సాహిత్యాన్ని, కళలను పోషించారని తెలిపారు. రవీంద్ర భారతీలో నిత్యం ప్రజలు ఆదరించే కళలతో విలసిల్లాలని, ఇందుకు శృతి లయ వంటి సంస్థలు దోహదపడతాయని పేర్కొన్నారు. సంస్థ అధ్యక్షులు భీమ్ రెడ్డి, సామాజిక కార్యకర్తలు తాటికొండ పట్టాభి, కుసుమ భోగరాజు, రామకృష్ణ, శివకుమార్, రామ చంద్రరావు, కళా రఫీ తదితరులు పాల్గొన్న సభకు దైవజ్ఞ శర్మ అధ్యక్షత వహించారు. ప్రముఖ గాయని ఆమని, గాయకులు రాజన్, సుభాష్, శ్రీనివాస్, స్వర కల్యాణి, వేంకటేశ్వరరావు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

ఆరు గ్యారంటీల అమలే లక్ష్యం

- ప్రతి అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం
- వచ్చేసారి నుంచి శాఖల వారీగా సమీక్ష
- మంత్రి పొంగులేటి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని తెలిపారు. ప్రతి అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ శాఖలకు సంబంధించి కచ్చితమైన లెక్కలు ఇవ్వాలని చెప్పారు. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, డబుల్ బెడ్ రూమ్, వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గృహాలకు తాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలపాలని సంబంధిత అధికారులకు సూచించారు. జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే ద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతి, సమస్యలు, నర్సింగ్ కళాశాల భవన

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు కింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్టు అధికారులు తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణ చేస్తే పనికివచ్చే భూములను ఉంచి, మిగతా భూములు చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీ చేయాలని సూచించారు. మున్నేరు వాగు నుండి లిఫ్ట్ లేకుండా, గ్రావిటీతో సీతారామ ప్రాజెక్టుకు నీరు వెళుతుందా.. లేదా ప్రణాళిక చేయాలన్నారు. పాలేరు లింక్ కెనాల్ భూసేకరణకు రైతులతో మాట్లాడి పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో 7/24 వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. నగరానికి చుట్టుపక్కల జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. 50 శాతానికి పైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పున్ణసమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందరం కలిసి ప్రజలకు మంచి చేసినదే నిజమైన పరిపాలన అని స్పష్టంచేశారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా అధికారులు, డివిజన్, పాలేరు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనసును రీసైక్లింగ్ చేయడం అవసరం

- వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ డైరెక్టర్ మహారాజ్

ప్రజాశక్తి-హైదరాబాద్

నేటి తరంలో మనసును రీసైక్లింగ్ చేయడం చాలా అవసరమని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ డైరెక్టర్ స్వామి బోధామయానంద మహారాజ్ తెలిపారు. నగరంలోని జి .నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, ఐకెఎస్ రీసెర్చ్ సెంటర్, సంస్కృత భారతీ, తెలంగాణా వారి సహకారంతో డిసెంబర్ 18 నుండి 23 వరకు ఇండియా నాలెడ్జ్ సెంటర్ సిస్టంపై ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మహారాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావాలను నేర్చుకోవడంలో ఉత్సుకత, స్వచ్ఛమైన మనస్సు, శరీరంపై నియంత్రణ, స్వీయ ప్రాముఖ్యత గురించి ప్రస్తావించారు. ఇటీవల కాలంలో ప్రాంతీయ రాజకీయాలు, కుల రాజకీయాలు, భాషా రాజకీయాలు, మత రాజకీయాలు భారతదేశాన్ని ఎలా ప్రభావితం చేశాయో మహారాజ్ నొక్కి చెప్పారు. జాతీయ విద్యా విధానంలో భారతీయ విజ్ఞాన వ్యవస్థ గురించి తెలుసుకోవడం అవసరమని స్పష్టంచేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రమేష్ రెడ్డి, హెచ్‌ఒడి డాక్టర్ ఎం. మాధవీలత, కన్వీనర్, కో కన్వీనర్లు వి.జాహ్నవి, డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మిర్చికి సాగునీరు విడుదల చేయాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

డి19 కెనాల్ కింద సాగునీటిని విడుదల చేయాలని రైతులు, బిఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డి19 కెనాల్ కింద 1500 నుంచి 2000 వేల ఎకరాల్లో రైతులు మిర్చి సాగు చేశారన్నారు. పెంచికలపాడు, మునగమనన్ దిన్నే, జనుంపల్లి, పాత సుగూరు, కొత్త సుగురు గ్రామాల రైతులు సాగు చేశామన్నారు. వారం నుంచి నీళ్లు రాక మిర్చి పంట ఎండిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాగైనా పంటను కాపాడుకోవాలని ఆరు గ్రామాల రైతులు పెబ్బేరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎస్‌సి ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి ఎస్‌సిని కలిశారు. వారబంది కింద ఫిబ్రవరి 15 తేదీ వరకు సాగునీటిని వదిలి పంటలు కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. వారబంది కింద నీళ్లు వదులుతామని ఎస్‌సి హామీ ఇవ్వడంతో శాంతించారు. అనంతరం రైతులు ఎస్‌సికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో పెబ్బేరు మండలం బిఆర్‌ఎస్ నాయకులు పెద్దింటి పద్మ వెంకటేష్, పెంచకలపాడు సర్పంచ్ గోవిందు నాయుడు, జనుంపల్లి సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డి, తిప్పాయపల్లి సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో రిమ్స్ విద్యార్థుల మృతి

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్
- మహారాష్ట్రలో డిన్నర్ చేసి వస్తుండగా ఘటన

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆదిలాబాద్ రిమ్స్‌లో ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎంబిబిఎస్ 2020 బ్యాచ్‌కు చెందిన యశ్వంత్ రెడ్డి, అమృతరాజ్, సాయి కిరణ్, చరణ్‌దీప్, బాలసాయి, డేవిడ్‌రాజ్ మూడు ద్విచక్రవాహనాలపై ఆదివారం రాత్రి 7 నుంచి 8 గంటల మధ్యలో క్యాంపస్ నుంచి బయటకు వెళ్లారు. మహారాష్ట్రలోని యవత్మల్ జిల్లాలోని ఓ దాబాలో డిన్నర్ చేశారు. తిరుగు ప్రయాణమై ఆదిలాబాద్‌కు వస్తుండగా మహారాష్ట్రలోని పాండ్రకవడ సమీపంలో టోల్ ప్లాజా వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టారు. ఈ ఘటనలో ఒకే వాహనంపై ఉన్న ఇద్దరి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. డేవిడ్ రాజ్ (21), బాలసాయి (23) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన రాత్రి 12 గంటల సమయంలో జరిగింది.

నివాళులర్పిస్తున్న వైద్యులు, వైద్య విద్యార్థులు

పాండ్రకవడలో పోస్టుమార్టం.. రిమ్స్‌లో సంతాప సభ

విషయం తెలుసుకున్న రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, తోటి విద్యార్థులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడి అధికారులతో మాట్లాడి పాండ్రకవడలోని ఆస్పత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను రిమ్స్‌కు తీసుకొచ్చారు. రిమ్స్‌లో వారి చిత్రపటాలు ఏర్పాటు చేసి సంతాప సభ నిర్వహించారు. విద్యార్థులు, రిమ్స్ సిబ్బంది నివాళు లర్పించారు.

ఆసిఫాబాద్ జడ్‌పి చైర్‌పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

- ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవికి తక్షణమే ఎన్నికలు నిర్వహించి, ఎస్‌టి మహిళను ఎన్నుకునేలా చట్టప్రకారం చర్యలు చేపట్టాలని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం హైదారాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి సి.పార్థసారధికి ఆయన పిర్యాదు చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ మెన్ పదవికి ఎస్‌టి (మహిళ)కు రిజర్వ్ చేయబడ్డ స్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలికంగా చైర్మెన్‌గా ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ, గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.